మహా సిటీ

# నమస్తే NRI.నెట్

World Digital News Portal For NRI Telugus

జనవరి, 2023 సంపుటి 12 , సంచిక 8

www.namastenri.net





ఖమ్మంలో తానా - సామినేని ఫౌండేషన్ వితరణ 10వ పేజీలో...



పెద్ద పండుగ సంక్రాంతి 3వ పేజీలో...




నాటా సేవా కార్యక్రమాలు 12వ పేజీలో...







సంక్రాంతి బరిలో విజేత ఎవరో? 13వ పేజీలో...


HAPPY
NEW YEAR
2023
Invest in your Hyderabad
The best time is now!
30 YEARS OF TAKING LIVES FORWARD
Dollar to Rupee values are at a historic low and Hyderabad's residential real estate is witnessing the highest appreciation across India.
SRI ADITYA
HOMES PRIVATE LIMITED
Taking lives forward!
Owing to the global pay parity on rise, more NRIs are now moving back to India, expecting a continuity in lifestyle and amenities.
Interest rates in the US are increasing and are now on part with Indian interest rates. But the rate and pace of appreciation of Indian real estate holdings are far superior than that of the USA.
Where Luxury Turns into An everyday Experience
3BHK Ready-to-move-in Apartments
@ O.U. Colony, Shaikpet
Starting at 1.5 Cr
6 Towers | 6 Acres | 1770 - 2390 Sft
522 Units | GHMC Approved
ADITYA
ATHENA
81519 99639
Come Home To your private Space
An extraordinary enclave of
23 Limited Edition Villas
Ensconced in the lap of nature at
MANCHIREVULA
ADITYA
SANCTUM
89779 19639
The Grand Life Inspired by the Rare breed
An Awe Inspiring Premium 3BHK Gated Community
@ JUBILEE HILLS
80 Units only | 1.5 Acre
G+20 Floors | 3299 - 4000 Sq. Ft
LE GRANDIOSE
90109 62255
Office address : # 8-2-332/8/A, Road No. 3, Banjara Hills, Hyderabad - 500 034
www.adityahomes.com
040-23558673




KAPIL PROPERTIES

Earn 9% - 12% ROI

## INVEST IN KAPIL BUSINESS PARK

**Now** start earning excellent additional monthly income.

| Investment of Rs. 15 Lakhs/- | Investment of Rs. 24 Lakhs/- |
| --- | --- |
| Earn Higher of Rs. 11,250/- or 90% of actual rent from 1.10.2026 | Earn Monthly Income of Rs. 18,000/- 20 Years Assurance *5% Rent Escalation Every Five Years |

### Outstanding Project Features

- Secure and Investment Friendly
- Invest Small, Gain Big
- Enjoy Steady Capital Appreciation
- Maintenance Free
- The Location Advantage
- World Class Construction

Contact

+91 - 84669 12345
+91 - 72888 87505
+91 - 93921 86769

### Existing Commercial Projects

Kapil Kavuri HUB



Kapil Towers



# పెద్ద పండుగ సంక్రాంతి

తెలుగువారికి సంక్రాంతి పెద్ద పండుగ. దీనిని భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమగా నాలుగురోజులు జరుపుకుంటారు. మనం సౌరమానం అనుసరించినా, చాంద్రమానం అవలంబించినా కాలాధినేత మాత్రం అనవరతం ద్వాదశ రాశీభూత సంక్రాంత పదగామిగానే, సృష్టి స్థితి లయ కారకుల ఆదేశాలను పాటిస్తుంటాడు. అలా, ఆయన అవిశ్రాంతంగా అవిరళంగా కొనసాగించే అమేయ పయనంలో, మకర రాశిలో ప్రవేశించే సమయం మకర సంక్రాంతి పర్వదినంగా, పండుగగా మన సంస్కృతిలో చోటును సంపాదించుకుంది.

ధనూరాశి నుంచి మకర రాశిలోనికి ప్రవేశించడమే ఉత్తరాయణ పుణ్య కాలంగా పరిగణిస్తారు. ఉత్తరాయణం దేవతలకు ముఖ్యం కనుక అది ఉత్తర కాలమని చెబుతారు. పుష్యమాసంలో, హేమంతఋతువులో, శీతలగాలులు వీస్తూ మంచు కురిసే కాలంలో సూర్యుడు మకర రాశిలోకి మారగానే వచ్చే మకర సంక్రాంతికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ పండుగ జనవరి మాసంలో వస్తుంది. మూడురోజులపాటు సాగే సంక్రాంతి పండుగలో మొదటిరోజున జరిగే పండుగ భోగి. నాలుగు మార్గాల కూడలిలో వేసే పెద్ద మంట అదే భోగిమంట. దక్షిణాయనంలో నిద్రబద్ధకంతో ఉండే సూర్యుడు ఇంతకంటే వేడితో ఉత్తరాయణ సూర్యుడుగా రాబోతున్నాడనే సంకేతమే ఈ భోగి మంట. ఈరోజున ఉదయం తెల్లారకముందే అందరూ లేచి భోగిమంటను వెలిగిస్తారు. ఇంట్లో ఉండే పాత చెక్కసామానులు, వస్తువులు, ఎండుకొమ్మల్లాంటి వాటిని భోగి మంటలో వదిలేసి కొత్త వాటితో నిత్యనూతన జీవితం ఆరంభించాలని, వేసవిలో వేడికి తగలబడే వాటినే గుర్తించాలనే మరో సంకేతం కూడా ఇందులో ఉంది. సాయంత్రంపూట బొమ్మల కొలువును ఏర్పాటుచేస్తారు. ఈరోజు భోగిపళ్ళ ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది. రేగుపళ్ళను భోగిపళ్ళుగా పోస్తారు. ఈ పండుగ సూర్యునికి ప్రీతిపాత్రమైన పండుగ. సూర్యుని రూపం, రంగు కలిగిన రేగుపళ్ళతో శనగలు, పూలు, చెరకుగడలు, కొన్ని నాణాలు కలిపి పిల్లల తలలపై పోస్తారు. సూర్యభగవానుని అనుగ్రహం పిల్లలపై ప్రసరించి ఆరోగ్యం కలగాలని కోరుతూ ఈ భోగిపళ్ళు పోస్తారు. పిల్లలకు కొత్త బట్టలు వేసి ఆశీర్వాద సూచకంగా భోగిపళ్ళను పోసి దిష్టి తొలగిస్తారు. సాయంకాలం అందరినీ పేరంటానికి పిలిచి వారి స్థోమతకు తగ్గట్టుగా పట్టుబట్టలు, తాంబూలాలు, పసుపుకుంకుమలు వాయనాలుగా ఇస్తారు.

**ఈ సంక్రమణానికే ఎందుకు ప్రాధాన్యం?**

మకర సంక్రాంతి లేదా మకర సంక్రమణం పేరుతో జరుపుకునే పండుగకు ఎంతో ప్రాధాన్యం ఉంది. సూర్యుడు ప్రతినెలా ఒక రాశి నుంచి మరొక రాశిలోకి మారుతుంటాడు. ఆయన ధనూరాశి నుంచి మరకరాశి లోనికి ప్రవేశించడమే ఉత్తరాయణ పుణ్యకాలంగా చెబుతారు. అందువల్ల ఈ సంక్రాంతి పర్వదినం విశిష్టమైనదం టారు. దేవతల పగలుగా చెప్పే ఉత్తరాయణానికి అంతటి విశిష్టత ఉండటం వల్లే కురుక్షేత్ర సంగ్రామంలో పోరాడి అస్త్రసన్యాసం చేసిన భీష్మపితామహుడు ఉత్తరాయణ పుణ్యకాలం వచ్చేవరకు తన ప్రాణాలను నిలుపుకుని అంపశయ్యపై పరుండి ఆ పిమ్మటే ప్రాణత్యాగం చేశాడు.



అందుకే ఉత్తరాయణంలో వచ్చే మకర సంక్రమణానికి అధిక ప్రాధాన్యం. మకర సంక్రాంతి పితృపూజలకు అనుకూలమైన దినం కాబట్టి, నువ్వులతో పితృవులకు తర్పణం విడవాలి. పితృ దేవతలకు, అర్హులకు ఏమి దానం చేస్తామో అవి ముందుజన్మలో కూడా మనకు ఫలితాన్నిస్తాయి. అందుకే ఈ



రోజు ఎవరి ఇంటా 'లేదు' అనే మాట రాకూడదని పెద్దలు చెబుతారు. అలాగే సంక్రమణ కాలంలో ధాన్యం, గోవులు, కంచు, బంగారం లాంటివి దానం చేయడం ఉత్తమం. వీటిని దానం చేసేంత శక్తిలేని వారు నువ్వులు లేదా నెయ్యి లేదా వస్త్రాలను దానం చేయాలి. ఫలాలు, కర్రలు, చెరకు, మీగడలతోపాటు మజ్జిగ దానం కూడా చాలా మంచిది. సంక్రాంతి పండుగనాడు కొత్తగా ఇంటికి తెచ్చుకున్న పండించిన ధాన్యంతో, పాలను కలిపి పొంగలి తయారు చేసి ప్రత్యక్షదైవమైన సూర్యభగవానికి నివేదన చేసి ఇంటిల్లిపాది స్వీకరిస్తారు. సంక్రాంతి మరుసటిరోజున కనుమ పండుగ జరుపుకుంటారు. ఇది ప్రధానంగా వ్యవసాయదారుల పండుగ. 'కనుమ' అంటే 'పశువు' అని అర్థం. ఈరోజున పశువులన్నింటినీ అలంకరించి వాటికి గంటలు కట్టి, పసుపు, కుంకుమలు చల్లి, భక్ష్యములను తినిపిస్తారు. ఆ మూగజీవులు తమయెడ చూపించే ప్రేమకు కృతజ్ఞతకు గుర్తుగా వాటిని అలంకరించి తినిపిస్తారు. కొన్ని ప్రాంతాల్లో కొత్తగా పండిన ధాన్యంతో పులగాన్ని వండి, ఆ అన్నం మెతుకులను పొలంలో చల్లుతారు. దీనికే 'పొలి చల్లడం' అంటారు. 'కనుమ' నాడు కాకి కూడా ప్రయాణం చేయదు అని ఓ సామెత ఉంది. ఈరోజున ప్రయాణం చేయడాన్ని మన పెద్దలు నిషేధించారు. పైగా ధర్మశాస్త్రాలు కూడా మకరసంక్రాంతి మరునాడు ప్రయాణం చేయరాదని చెబుతున్నాయి.

**వివిధ రాష్ట్రాలలో సంక్రాంతి వేడుకలు**

ఆంధ్రప్రదేశ్‌లో మకరసంక్రాంతి పండుగను 4రోజులపాటు జరుపుకుంటారు. మొదటి రోజును భోగి పండుగ పేరుతో, రెండవ రోజుని 'మకర సంక్రాంతి' పేరుతో లేదా పెద్దపండుగ అనీ మూడవ రోజున 'కనుమ' అని నాలుగవరోజును 'ముక్కనుమ' అనీ అంటారు. సంక్రాంతి రోజున ఇంటిల్లిపాది కొత్తబట్టలు కట్టుకుని గుళ్ళకి వెళ్ళి 'పంటల' పండుగ జరుపుకుంటారు. గుళ్ళలోని మూలవిరాట్టులకి పాయసం నైవేద్యంగా పెట్టిస్తారు. కనుమనాడు పల్లెలలో కోడిపందాలు నిర్వహిస్తారు. కాని ఇప్పుడు కోడిపందాలు పెద్దగా లేకపోయినా కొన్ని చోట్ల మాత్రం జరుగుతున్నాయి.

**మహారాష్ట్రలో...**

మహారాష్ట్రలో మకర సంక్రాంతి నాడు ప్రజానీకం, నువ్వుల పప్పు, పంచదార కలిపి చేసిన 'తిల్ గుల్'నీ, నూపప్పుబెల్లంతో చేసిన నువ్వుల లడ్డూలని పరస్పరం 'తిల్‌గుల్ ఘ్యా, గోడ్‌గోడ్ బోలా' అంటూ సుహృద్భావ పూరకంగా ఇచ్చిపుచ్చుకుంటారు. తిల్‌గుల్ ఇచ్చి పుచ్చుకోవడంలో అంతరార్థం, గతంలోని పగలని, కావేశాలని మర్చిపోయి, తియ్యగా మాట్లాడుతూ,





స్నేహమరందాలు చిందించడమే మధ్యాహ్న భోజనాలలో 'తిల్‌పోళీ' ముఖ్యమైన పిండివంట. వీటిని చేస్తే మహారాష్ట్ర స్త్రీలే చెయ్యాలి మరీ!. మహారాష్ట్ర మహిళలకు ఇది ప్రత్యేకమైన రోజు. వివాహితులైన స్రీలను 'హల్దీ కుమ్‌కో' కోసం, మనవైపు జరిగే పేరంటాలకోసం పిలిచే విధంగా పిలిచి, ఆ రోజున కొన్న పాత్ర ఏదైనా కానుకగా ఇవ్వడం సంప్రదాయంగా వస్తున్నది.

**గుజరాత్‌లో...**

గుజరాత్‌లో కూడా మకర సంక్రాంతి వేడుకలను మహారాష్ట్ర సంప్రదాయపద్ధతులతోనే జరుపుకుంటారు. కాకపోతే, బంధుమిత్రులందరికీ యధాశక్తి కానుకలు ఇచ్చిపుచ్చుకుంటారు. కుటుంబంలో పెద్దవాళ్ళు పిల్లలకు ఆకర్షణీయమైన పారితోషికాలు ఇస్తారు. ఈ శుభసందర్భాలలో గుజరాతీ పండితులు, విద్యార్థులకు జ్యోతిష శాస్త్రంలో, వేదాంతంలో ఉన్నత విద్యాభ్యాసం కోసం ఉదారంగా ఉపకారవేతనాలు ఇస్తారు.

**పంజాబ్‌లో 'లోహరీ'గా...**

పంజాబ్‌లో, డిసెంబర్, జనవరి నెలలో చలిబాగా ఎక్కువ కనుక సంక్రాంతి సమయంలో ఇళ్ళ ముంగిట్లో పెద్దపెద్ద చలిమంటలు వేస్తారు. సంక్రాంతి పండుగను 'లోహరి' అనే పేరుతో జరుపుకుంటారు.

# తెలంగాణలో మోదీ పర్యటనకు అంతా రెడీ...



సంక్రాంతి తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో పర్యటించి, దక్షిణమధ్య రైల్వే పరిధిలో తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించే అవకాశాలున్నాయని సమాచారం అందింది. దక్షిణమధ్య రైల్వే పరిధిలో తొలి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను సికింద్రాబాద్-విజయవాడ మార్గాల్లో నడపనున్నారు. ఈ నెలలోనే కేంద్ర ప్రభుత్వం ఈ రైలును ప్రారంభించాల్సి ఉంది. దేశంలో ఇప్పటివరకు ఏడు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల ప్రారంభానికి నోచుకోగా ఎనిమిదో ఎక్స్‌ప్రెస్ రైల్ తెలంగాణలో ప్రారంభం కానుంది. ఈ ఎక్స్‌ప్రెస్ రైలు గరిష్ఠంగా గంటకు 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించనుంది. సికింద్రాబాద్-విజయవాడ రూట్‌లో ట్రాక్ సామర్థ్యాన్ని ఇటీవలే పెంచారు. ఆ తర్వాత వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రయల్ రన్ నడుస్తోంది. ఇప్పటివరకు దేశంలో ఏడు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రధాని మోడీ ప్రారంభించారు. ఆయనే స్వయంగా ఈ రైళ్లను ప్రారంభిస్తున్న నేపథ్యంలో తెలంగాణలోనూ పర్యటించనున్నారని భావిస్తున్నారు. సంక్రాంతి పర్వదినం తర్వాత 19 లేదా 20 తేదీలలో హైదరాబాద్ ప్రధాని మోడీ రావొచ్చని అధికారులు అంటున్నారు. ఈ సందర్భంగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభంతోపాటు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులకు శంఖుస్థాపన చేసే అవకాశం ఉంది. సికింద్రాబాద్ స్టేషన్‌నుంచే ఆయన జాతినుద్దేశించి ప్రసంగించేందుకు కూడా యోచిస్తున్నారని తెలిసింది. ప్రస్తుతం న్యూఢిల్లీ -వారణాసి, న్యూఢిల్లీ-శ్రీమాతా వైష్ణో దేవీ కాట్రా, న్యూఢిల్లీ-అంబ్ అందౌరా, ముంబై సెంట్రల్-గాంధీనగర్, మైసూర్-చెన్నై, బిలాస్‌పూర్-నాగపూర్, హౌరా-న్యూజల్పాయ్‌గురి రూట్లలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు పరుగులు పెడుతున్నాయి.

వచ్చే ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం నాటికి 75 వందే భారత్ రైళ్లను నడిపే లక్ష్యంతో కేంద్రం పనిచేస్తోంది. 52 సెకండ్లలో గంటకు 100కిలోమీటర్ల వేగాన్ని అందుకునే రైలు గంటకు 200కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఇందులో ఆటోమేటిక్ డోర్లు, జీపీఎస్ బేస్డ్ ఆడియో విజువల్ ప్యాసింజర్ ఇన్ఫర్మేషన్ సిస్టం, ఎంటర్‌టైన్‌మెంట్ కోసం వైఫై హాట్ స్పాట్ల వంటి అధునాతన సౌకర్యాలు ఈ రైలులో ఉంటాయి.

# వచ్చే జనవరి నాటికి అయోధ్యలో రామమందిరం రెడీ



అయోధ్యలో రామ మందిరం నిర్మాణం వచ్చే ఏడాది జనవరి 1నాటికి పూర్తవుతుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు. బీజేపీ 'జన్ విశ్వాస్ యాత్ర' త్రిపురలో ప్రారంభించిన తరువాత అమిత్ షా ఈమేరకు ప్రకటన చేశారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ లక్ష్యంగా అమిత్ షా విమర్శలు ఎక్కుపెట్టారు. "రాహుల్ బాబా వినండి.. నేను రామ మందిరం తెరవడానికి తేదీలు ప్రకటిస్తున్నాను" అంటూ జనవరి 1, 2024 నాటికి అయోధ్య రామమందిరం సిద్ధంగా ఉంటుందని ఆయన వెల్లడించారు. హిందువులు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న అయోధ్యలో బాబ్రీ మసీదును కూల్చివేసిన స్థలం వద్ద రామమందిర నిర్మాణం జరుగుతోంది. 2019లో సుప్రీంకోర్టు తీర్పుతో రామ మందిర వివాదానికి ముగింపు పలికింది. ఆగస్టు 5, 2020న రామ మందిర నిర్మాణానికి భూమిపూజ చేశారు. ప్రస్తుతం ఆలయ నిర్మాణ పనులను రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ చూస్తోంది. ఇప్పటి వరకు 50 శాతం ఆలయ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. రామ్ లల్లా గర్భగృహ దర్శనం జనవరి 2024 నుంచి ఉంటుందని ఇటీవల రామజన్మభూమి ట్రస్టు కూడా వెల్లడించింది. టెంపుల్ సైట్ వద్ద 550 మంది ఎల్ అండ్ టీ కార్మికులు పనిచేస్తున్నారు. ఆలయ నిర్మాణం కోసం వాడే పింక్ సాండ్‌స్టోన్ కోసం రాజస్థాన్‌లో మరో వెయ్యి మంది కార్మికులు పనిచేస్తున్నారు. పూర్తి టెంపుల్ కాంప్లెక్స్‌ను మాత్రం 2025లోగా పూర్తి చేయనున్నారు. విరాళాల రూపంలో రూ.3200 కోట్లు ఇప్పటికే ట్రస్టుకు అందాయి.

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:12 Januray : 2023 Issue: 8

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44




# కేటీఆర్, సత్య నాదెళ్ళ భేటీ

తెలంగాణ మంత్రి కేటీఆర్ ..ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ ఛైర్మన్, సీఈవో సత్య నాదెళ్లతో భేటీ అయ్యారు. కాగా సత్య నాదెళ్ల భారత పర్యటనలో ఉన్నారు. ఈ మేరకు హైదరాబాద్ కు వచ్చిన ఆయనతో కేటీఆర్ స్నేహపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ విషయాన్ని ట్విట్టర్ ద్వారా కేటీఆర్ తెలిపారు. ఇద్దరు హైదరాబాదీల కలయికతో ఈరోజు గొప్పగా ప్రారంభమయిందని ఆయన అన్నారు. బిజినెస్, బిర్యానీ గురించి మాట్లాడుకున్నామని తెలిపారు. సత్య నాదెళ్ల హైదరాబాద్ లోనే పెరిగిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ఆయన విద్యాభ్యాసం కొనసాగింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వ విధానాలు, ప్రోత్సాహకాలు, హైదరాబాద్ లో అవకాశాలు తదితర అంశాలను సత్య నాదెళ్లకు కేటీఆర్ వివరించినట్టు సమాచారం. లేటెస్ట్ టెక్నాలజీపై కూడా ఇరువురూ చర్చించినట్టు తెలుస్తోంది. అలాగే తాము వ్యాపారం గురించి.. బిర్యానీ గురించి మాట్లాడుకున్నట్లుగా పేర్కొన్నారు. ఇదే విషయాన్ని ఆయన ట్వీట్ రూపంలో అందరికి పంచుకున్నారు. తన భారత పర్యటన సందర్భంగా సత్య నాదెళ్ల షెడ్యూల్‌ను చూస్తే.. మరే రాష్ట్రానికి చెందిన మంత్రితోనూ ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యింది లేదు. అదే సమయంలో.. ఆయనతో ఎవరైనా భేటీ అయితే.. వ్యాపారం గురించి.. భవిష్యత్తు అవకాశాల గురించి మాత్రమే మాట్లాడే వీలుంది. అంతేతప్పించి.. బిర్యానీ గురించి మాట్లాడే అవకాశమే ఉండదు. అయితే సత్య నాదెళ్ల తొలినాళ్లలో హైదరాబాద్‌లో చాలాకాలం ఉన్నందున ఆయనకు ఇక్కడి ఫుడ్ గురించి అవగాహన ఉండటంతో దానిని దృష్టిలో పెట్టుకుని కేటీఆర్‌తో చర్చల్లో బిర్యానీ ప్రస్తావన వచ్చి ఉంటుందని భావిస్తున్నారు. కేటీఆర్ తప్పించి మరెవరూ కూడా ఆయనతో హైదరాబాద్ బిర్యానీ గురించి మాట్లాడేంత చొరవ తీసుకోరన్నది మాత్రం నిజం. తమ ప్రభుత్వంలో ఐటీకి.. ఐటీ అనుబంధ రంగాలకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలు.. అవకాశాల గురించి చర్చించినట్లుగా కూడా కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డి పాదయాత్రకు ముహూర్తం ఖరారు



తెలంగాణలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాదయాత్రకు ముహూర్తం ఖరారు అయ్యింది. ఈనెల 26 నుండి పాదయాత్ర చేస్తామని ఆయన చెప్పారు. పాదయాత్ర ఎక్కడి నుంచి ప్రారంభించాలనే దానిపై మూడు ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. భద్రాచలం, జోడేఘడ్, జోగులాంబ వీటిలో ఏదోఒకటి ప్లేస్ ఫైనల్ అవుతుందని, తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇన్ ఛార్జీ వచ్చిన తర్వాత యాత్ర షెడ్యూల్ ఖరావుతుందని తెలుస్తోంది. రోజుకు 19 కిలోమీటర్లు, 126 రోజులు యాత్ర ఉంటుందని, అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు,నేతలు అందరూ సమన్వయంతో పనిచేయాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే లక్ష్యంతో రేవంత్ రెడ్డి ఈ యాత్ర చేయనున్నారు. ఇటీవల మల్లిఖార్జున ఖర్గేతో జరిగిన భేటీలోనూ పాదయాత్రకు సంబంధించి రేవంత్ చర్చించినట్లు సమాచారం. అందుకు ఖర్గే కూడా సుముఖత వ్యక్తం చేశారని రేవంత్ వర్గం నాయకులు చెబుతున్నారు.

# ఆ జీవోను అడ్డుకుంటాం...వెనక్కి తీసుకోవాల్సిందే

## పవన్, చంద్రబాబు భేటీలో నిర్ణయం



తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, విపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడును జనసేన అధినేత, సినీనటుడు పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లో కలుసుకుని చర్చలు జరిపారు.

తొలుత పవన్ మాట్లాడుతూ ఇటీవల కుప్పంలో జరిగిన ఘటనల నేపథ్యంలో చంద్రబాబుకు సంఘీభావం తెలిపేందుకు వచ్చానన్నారు. ఈ సందర్భంగా ఏపీలో వైకాపా అరాచకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, పింఛన్లు, శాంతిభద్రతలు తదితర అంశాలపై చర్చించామని తెలిపారు. ప్రజల వద్దకు వెళ్లకుండా ప్రతిపక్ష నేతలను నియంత్రించేందుకే జీవో నంబర్ 1 పేరుతో చీకటి జీవో తెచ్చారని ఆరోపించారు. ప్రధాన ప్రతిపక్షాలు ప్రజల దగ్గరకు వెళ్లకూడదనే కుట్ర చేస్తున్నారు. ప్రభుత్వ దుందుడుకు చర్యలకు అడ్డుకట్ట వేసేందుకు అనుసరించాల్సిన అంశాలపై చర్చించాం. భవిష్యత్తులో జీవో నంబర్ 1ను వెనక్కి తీసుకునేందుకు ఏం చేయాలనేదానిపై మాట్లాడుకున్నాం. శాంతి భద్రతల పర్యవేక్షణ పోలీసుల బాధ్యత. మా మీటింగ్‌లకు మా లాఠీలు మేమే పట్టుకోవాలా?అలాంటప్పుడు ప్రభుత్వాలు, పోలీసు వ్యవస్థ దేనికి? కందుకూరు, గుంటూరు ఘటనలకు పోలీసు వైఫల్యమే కారణం. ఇరిగేషన్ మంత్రికి పోలవరం ప్రాజెక్టుకు గురించి తెలియదు. వైకాపా నేతలు చేసే విమర్శలన్నింటికీ ఈనెల 12న జరిగే సభలో సమాధానమిస్తా. ఏపీలోకి భారాస రావడంలో తప్పులేదు. ఏ పార్టీలోకి అయినా చేరికలు సహజం అని పవన్ అన్నారు.

రాజకీయాల్లో పొత్తులు సహజమే.. రాజకీయాల్లో సమీకరణాలు ఎప్పటికప్పుడు మారుతుంటాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఏపిలో బిఆర్ఎస్ పార్టీని స్వాగతిస్తున్నామని, 2009లో ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్నాం తరువాత విభేదించిన విషయాన్ని చంద్రబాబు గుర్తు చేసారు.

రాష్ట్రంలో అరాచక పాలన, పెన్షన్ల తొలగింపు, ఫీజు రీయింబర్స్ మెంట్, శాంతిభద్రతలు లోపించడం, రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడం, ప్రభుత్వానికి తన బాధ్యతలను గుర్తుచేయడం వంటి అంశాల గురించి తామిరువురం విస్తృతంగా చర్చించుకున్నామని పవన్ కల్యాణ్ వెల్లడించారు. ప్రజలకు వద్దకు వెళ్లి వాళ్ల సమస్యలపై మాట్లాడనివ్వకుండా ఎప్పుడో బ్రిటీష్ కాలం నాటి చట్టం తీసుకురావడం, ప్రత్యర్థి పార్టీలను అడ్డుకునేందుకు ఇలాంటి చెత్త జీవోలు తీసుకురావడాన్ని ఆపాలని బలంగా నిర్ణయించుకున్నామని తెలిపారు.

ఈ జీవో తీసుకురావడానికి ముందే తనను వైజాగ్ లో అడ్డుకున్నారని, వాహనంలోంచి దిగకూడదు, ప్రజలకు అభివాదం చేయకూడదు, గదిలోంచి బయటకు రాకూడదు అని ఆంక్షలు విధించారని పవన్ తెలిపారు. తనకేకాదు, సీనియర్ నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసి, నవ్యాంధ్రప్రదేశ్ కు తొలి ముఖ్యమంత్రిగా వ్యవహరించిన చంద్రబాబుకు కూడా ఇలాంటి ఇబ్బందికర పరిస్థితే ఎదురైందని వివరించారు. అందుకే ఆయనకు మద్దతు తెలిపేందుకు వచ్చానని, భవిష్యత్తులో ప్రభుత్వం ఈ జీవోను వెనక్కి తీసుకునేలా చేయడం కోసం ఏంచేయాలన్న దానిపై చంద్రబాబుతో కూలంకషంగా మాట్లాడినట్టు తెలిపారు.

కాగా వారిద్దరి కలయిక భవిష్యత్తులో టీడీపి, జనసేన కలిసి పోటీ చేయడానికి నాందిగా ఉన్నట్లు కనిపిస్తోందని పరిశీలకులు పేర్కొంటున్నారు.




# వైఎస్సార్ కంటి వెలుగు మూడో విడతపై దృష్టి

ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు పథకం మూడో విడతను పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ ఏడాది మే నెలాఖరులోగా ఈ పథకం అమలును పూర్తి చేయాలని నిర్దేశించుకున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అందుకోసం అదనంగా స్క్రీనింగ్ బృందాలను సమకూర్చడం లాంటి అంశాలపై దృష్టి సారించారు. సామూహిక కంటి పరీక్షల ద్వారా 5.60 కోట్ల మంది ప్రజల్లో నేత్ర సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం 2019లో ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆరు దశల్లో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించే ప్రణాళిక రూపొందించారు. తొలి రెండు దశల్లో 60,393 పాఠశాలల్లో 66,17,613 మంది విద్యార్థులకు కంటి సమస్యలు గుర్తించేందుకు స్క్రీనింగ్ నిర్వహించారు. నేత్ర సమస్యలతో బాధపడుతున్న 1,58,227 మందికి ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేసింది. 310 మంది విద్యార్థులకు కేటరాక్ట్ సర్జరీలు చేశారు

మూడో విడతలో 56.88 లక్షల మందికి స్క్రీనింగ్ చేయాలని భావిస్తున్నారు. అలాగే రాష్ట్రంలో 60 ఏళ్లు పైబడిన 56,88,424 మంది వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించేలా మూడో విడత కార్యక్రమాన్ని 2020 ఫిబ్రవరిలో ప్రారంభించారు. ఇప్పటి వరకూ 22,91,593 మందికి పరీక్షలు చేశారు. వీరిలో 10,91,526 మందికి మందుల ద్వారా నయం చేయవచ్చని గుర్తించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్‌తో కలిసి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన నాటా

నాటా సేవా డేస్ కార్యక్రమంలో భాగంగా సంతనుతల పాడు, ప్రకాశం జిల్లాలో రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్‌తో కలిసి వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. నాటా సెక్రెటరీ గంధ్ర నారాయణ రెడ్డి మరియు నాటా ఫౌండర్ ప్రేమ్ సాగర్ రెడ్డి ఔదార్యం తో అర్పాటుచేసారు. ఈ కార్యక్రమానికి నాటా సేవా కో కోఆర్డినేటర్ రాజీవ్ రెడ్డి మరియు స్థానిక నాయకులు హాజరయ్యారు.



# ఫ్లోరిడాలో టాయ్ డ్రైవ్ నిర్వహించిన నాట్స్

## అనాధశ్రమంలో చిన్నారుల కోసం నాట్స్ ముందడుగు




**టంపాబే:** అమెరికా లో అనేక సేవ కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ మరో వినూత్న సేవ కార్యక్రమాన్ని చేపట్టింది. ఫ్లోరిడాలోని టంపాబేలో నాట్స్ విభాగం టాయ్ డ్రైవ్ నిర్వహించింది. టంపాలోని హోప్ ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ హోమ్‌లో అనాథ చిన్నారులకు బొమ్మల విరాళంగా ఇచ్చేందుకు చేపట్టిన ఈ టాయ్ డ్రైవ్ విజయవంతంగా జరిగింది. నాట్స్ సభ్యులు, తెలుగువారు చాలా మంది బొమ్మలను విరాళంగా ఇచ్చారు. ఇలా నాట్స్ సేకరించిన 1500 బొమ్మలను హోప్ చిల్డ్రన్ హోమ్‌కి విరాళంగా అందించడం జరిగింది. నాట్స్ చేపట్టిన ఈ టాయ్ డ్రైవ్ కార్యక్రమం పట్ల హోప్ సంస్థ హర్షం వ్యక్తం చేసింది. నాట్స్ సేవాభావంతో చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల ప్రశంసల వర్షం కురిపించింది. చిన్నారుల్లో సృజనాత్మకత పెంచే పజిల్స్, బొమ్మలు, రిమోట్ కార్లు, సాఫ్ట్ టాయ్స్ ఇలా ఎన్నో రకాల బొమ్మలు టాయ్ డ్రైవ్‌లో నాట్స్ సేకరించడం ఇవ్వడాన్ని హోప్ సంస్థ ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు. నాట్స్ సభ్యులతో పాటు వారి పిల్లలు కూడా ఇందులో భాగస్వాములు అయి టాయ్ డ్రైవ్‌ని విజయవంతం చేశారు.

చిన్నారుల్లో సేవాభావాన్ని పెంపొందించడానికి, సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వాలనే భావన పెంచడానికి ఈ టాయ్ డ్రైవ్ ఎంతగానో దోహద పడుతుందని హోప్ సంస్థ అభిప్రాయపడింది. నాట్స్ చేపట్టిన టాయ్ డ్రైవ్ విజయవంతం చేయడానికి శ్రేయ మల్లాది, సృజన మాడభూషి, సుధాకర్ మున్నంగి, భరత్ ముద్దన, భాను ధూళిపాళ్ల తదితరులు కీలక పాత్ర పోషించారు.

ఈ టాయ్ డ్రైవ్ కోసం తమ వంతు సహకారాన్ని అందించిన నాట్స్ మాజీ ఛైర్మన్ శ్రీనివాస్ గుత్తికొండ, నాట్స్ బోర్డు గౌరవ సభ్యులు డా.కొత్త శేఖరం, బోర్డు వైస్ ఛైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, బోర్డు ఆఫ్ డైరక్టర్ శ్రీనివాస్ మల్లాది తదితరులకు నాట్స్ టంపాబే విభాగం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ఫైనాన్స్/మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ భాను ధూళిపాళ్ల, ప్రోగ్రామ్స్ నేషనల్ కోఆర్డినేటర్ రాజేష్ కాండ్రు, జాయింట్ ట్రెజరర్ సుధీర్ మిక్కిలినేని, సలహా మండలి సభ్యులు ప్రసాద్ అరికట్ల, సురేష్ బొజ్జా, చాప్టర్ కో ఆర్డినేటర్ సుమంత్ రామినేని, జాయింట్ కోఆర్డినేటర్ విజయ్ కట్టా, కోఆర్డినేటర్ కమిటీ చైర్స్ భరత్ ముద్దన, హరి మండవతో పాటు నాట్స్ వాలంటీర్లందరూ చక్కటి ప్రణాళికతో టాయ్ డ్రైవ్‌ని విజయవంతం చేశారు.

భావితరంలో సేవాభావాన్ని నింపేందుకు టాయ్ డ్రైవ్ చేపట్టి విజయవంతం చేసిన టంపాబే నాట్స్ విభాగాన్ని నాట్స్ ఛైర్ విమెన్ అరుణగంటి ప్రత్యేకంగా అభినందించారు. సేవే గమ్యం నినాదానికి తగ్గట్టుగా టంపాబే విభాగం టాయ్ డ్రైవ్ నిర్వహించిందని నాట్స్ అధ్యక్షుడు బాపు నూతి టంపాబే నాయకులను ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన, సెక్రటరీ రంజిత్ చాగంటి, ఎగ్జిక్యూటివ్ మీడియా సెక్రటరీ మురళి మేడిచెర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# చలపతిరావు మృతి పట్ల నాట్స్ సంతాపం




ప్రముఖ నటుడు కైకాల సత్యనారాయణ మృతిని మరవకముందే.. మరో సీనియర్ నటుడు చలపతిరావు మరణవార్తను తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ ఓ ప్రకటనలో తెలిపింది. 1200 పైగా తెలుగు చిత్రాల్లో నటించి ఏ పాత్ర వేసినా అందరి చేత శభాష్ అనిపించుకున్న చలపతిరావు మరణం తమను కలిచివేసిందని నాట్స్ ఛైర్ విమెన్ అరుణగంటి అన్నారు. తెలుగు సినిమాల్లో విలనిజంతో పాటు కామెడీ పండించడంలో కూడా చలపతిరావుది విలక్షణమైన శైలి అని నాట్స్ అధ్యక్షుడు బాపయ్య చౌదరి(బాపు) నూతి అన్నారు. చలపతిరావు కుటుంబానికి నాట్స్ నాయకులు, సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# తానా ఉచిత కంటి వైద్య శిబిరం




అనంతపురం జిల్లా కల్యాణదుర్గం రూరల్ చాపరి గ్రామంలో తానా ఫౌండేషన్ ట్రస్ట్ మరియు వర్ష హాస్పిటల్ ఎండీ సుప్రజా చౌదరి (కడప) ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ప్రారంభించారు. తానా ఫౌండేషన్ ట్రస్ట్ ట్రెజరర్ పురుషోత్తం చౌదరి మాట్లాడుతూ ఈ శిబిరానికి 350 మంది కంటి చికిత్స కోసం చాపరి గ్రామ చుట్టుపక్కల గ్రామాల వారు వచ్చారన్నారు. చాపిరి గ్రామ సర్పంచ్, హనుమంతు మరియు ఎంపీటీసీ లక్ష్మీకాంత్ మరియు తానా ఫౌండేసన్ ట్రస్ట్ ప్రెసిడెంట్ అజయ్ చౌదరి లావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి తన ఫౌండేషన్ ట్రస్ట్ అధినేతలు మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు ఉచిత మెగా కంటిచూపు చికిత్స వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అమెరికాలో ఘనంగా ఘంటసాల వెంకటేశ్వర రావు శత జయంతి వేడుకలు

అమెరికాలోని ఎడిసన్ నగరంలో స్థానిక రాయల్ ఆల్బర్ట్ ప్యాలెస్‌లో శతాబ్ది గాయకుడు, గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వర రావు శత జయంతి వేడుకలను వైభవంగా జరిపారు. ఘంటసాల సంగీత కళాశాల ఇంటర్నేషనల్ (జీఎస్‌కేఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు అన్నా మధుసూదన్ రావు అధ్యక్షత వహించారు. ఘంటసాల సతీమణి సావిత్రి భారత్ నుంచి పంపిన వీడియో సందేశం ఆ మహా గాయకుడి పాటల జ్ఞాపకాలను అందరి మనుసుల్లోనూ నింపింది. ఘంటసాల కుమార్తె సుగుణ, ఆయన కోడలు కృష్ణకుమారి ఈ శత జయంతి వేడుకలు జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ తమ సందేశాలు పంపారు. ప్రపంచంలోనే అత్యధిక సంస్మరణ సభలు జరిగిన గాయకుడిగా ఘంటసాల చరిత్ర సృష్టించారని అలాంటి గొప్ప శతాబ్ది గాయకుడికి భారత అత్యున్నత పౌర పురస్కారం భారత రత్న ఇవ్వాలని కృష్ణకుమారి అభ్యర్థించారు. అనంతరం ఆయనకు భారత రత్న ఇవ్వాలని కోరుతూ సభ్యుల సంతకాలు సేకరించి కేంద్ర ప్రభుత్వానికి వినతి పత్రం పంపించారు. ఘంటసాల ఆలపించిన 101 భగవద్గీత శ్లోకాలను 20మంది జీఎస్‌కేఐ సభ్యులు శ్రద్ధగా ఆలపించి శతాబ్దిగాయకుడికి ఘనంగా నివాళి అర్పించారు. శతజయంతి సందర్భంగా జీఎస్‌కేఐ సభ్యులు ఘంటసాల సంగీత దర్శకత్వం, గానంతో సమకూర్చిన 100 పాటల పల్లవులను శతగీత విభావరిగా పాడి ప్రేక్షకులను మైమరిపించారు. ఘంటసాల సంగీత దర్శకత్వం వహించిన రహస్యం సినిమాలోని గిరిజా కల్యాణం కూచిపూడి యక్షగానాన్ని చిన్మయి నృత్యాలయ న్యూజెర్సీ వారు శ్రీదేవి ముంగర, చిన్మయి ముంగర ఆధ్వర్యంలో ప్రదర్శించి ఆహూతులను మంత్రముగ్ధుల్ని చేశారు. ఘంటసాల పాటలను ప్రముఖ సినీ గాయకుడు ఆదిత్య అయ్యంగార్ గానం చేసి శ్రోతలకు వీనులవిందు చేశారు.

# డల్లాస్‌లో తానా ఫుడ్ డ్రైవ్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా),డల్లాస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన తానా డిఎఫ్‌డబ్ల్యు టీమ్ ఆధ్వర్యంలో పేదల సహాయార్థం 'ఫ్రిస్కో ఫ్యామిలీ సర్వీసెస్' మరియు 'నార్త్ టెక్సాస్ ఫుడ్ బ్యాంక్' కు తానా డాలస్ ఫుడ్ డ్రైవ్ కార్యక్రమంలో 9000 మందికి పైగా ఒక్కరోజుకి సరిపడే వివిధ రకాల పలు ఆహార ధాన్యాలు, క్యాన్డ్ ఫుడ్ మరియు నిత్యవసర సరుకులు అందజేశారు. మనకు జీవనోపాధి, ఎదుగుదలకు ఎన్నో సదుపాయాలు కల్పించిన అమెరికాకు మనం ఎంతో ఋణపడి వున్నాం అని, ఇక్కడ నివసిస్తున్న పేదవారికి, తిరిగి మనవంతు తోడ్పాటు అందించాలనే సదుద్దేశంతో తానా "ఫ్రిస్కో ఫ్యామిలీ సర్వీసెస్", "నార్త్ టెక్సాస్ ఫుడ్ బ్యాంక్" వారికి గత కొన్ని సంవత్సరాలుగా 'తానా' సహాయ సహకారాలను అందిస్తుంది అని తెలియజేశారు. తానా ప్రవాసంలో వున్న తెలుగువారితో పాటు అమెరికా సమాజంతో మమేకమై ఇక్కడ పేదరికంలో వున్న వారికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్నాం అని చెప్పడానికి చాలా ఆనందంగా వుందన్నారు. పేదల సహాయార్థం ఫుడ్ డ్రైవ్ కార్యక్రమానికి గ్రాండ్ స్పాన్సర్స్ గా డా. ప్రసాద్ నల్లూరి, శేషగిరి గోరంట్ల తమ ఉదారతను చాటుకున్నారు, వీరితో పాటు విరాళాలు అందించిన దాతలు అందరికీ మరియు ఫుడ్ డ్రైవ్ చేపట్టడానికి సహకరించిన "ఫ్రిస్కో ఫ్యామిలీ సర్వీసెస్", "నార్త్ టెక్సాస్ ఫుడ్ బ్యాంక్" వారికి, ప్రసార మాధ్యమాలకు, కమిటీ సభ్యులకు, స్వచ్ఛంద కార్యకర్తలకు, సతీష్ కొమ్మన కృత్ఞతలు తెలియజేశారు.




# 'తానా కళారాధన'లో సీనియర్ నటీనటులకు సన్మానం



తెలుగు సినీరంగంలో సీనియర్ నటీ నటులను తానా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించింది. డిసెంబర్ 16వ తేదీన శిల్పకళా వేదికపై నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, నాటి సినీ నటీనటులు కృష్ణవేణి, నటులు కోట శ్రీనివాసరావు, మురళీమోహన్, గిరిబాబు, గాయని సుశీల, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, దర్శకుడు కోదండరామిరెడ్డితోపాటు గాయని సునీత, మాజీ ఎంపి యార్లగడ్ల లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, ఖండాంతరాలు దాటి వెళ్ళినా జన్మభూమి ఋణం తీర్చుకొంటున్న తానా సంస్థ సేవలను అభినందించారు. మాతృ మూర్తిని, మాతృ భాషను, ఉన్న వూరిని, గురువులను ఎన్నటికీ మరువరాదని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లోకన్నా అమెరికాలో తెలుగు వెలుగుతోందని, మాతృభాష అభివృద్ధి కోసం ప్రవాసులు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నారని, ఇక్కడున్న తెలుగువారు వారిని ఆదర్శంగా తీసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని వెంకయ్యనాయుడు తెలిపారు. ముందు మన భాషను నేర్చుకోవాలి, ఆ తరువాతే ఆంగ్లం నేర్చుకోవాలి అని చెబుతూ, పిల్లలు మాతృభాషలో మాట్లాడేలా చిన్నప్పటి నుంచే అలవాటు చేయాలని కోరారు. ఇతర భాషలు నేర్చుకోవడంలో తప్పులేదు.. కానీ అమ్మభాషను మరిచిపోరాదని, మాతృభాషలో చదవడం వల్ల ఉన్నతపదవులు రావన్న భావన వద్దని అంటూ, ప్రస్తుత రాష్ట్రపతి, ప్రధాని, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ మాతృభాషలోనే చదువుకుని ఉన్నత పదవులను చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ఉదహరించారు. తానూ కూడా పల్లెటూరులో మాతృభాషలో చదువుకున్న విషయాన్ని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో అలనాటి సినీ నటి కృష్ణవేణి, నటులు కోట శ్రీనివాసరావు, మురళీమోహన్, గిరిబాబు, గాయని సుశీల, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, దర్శకుడు కోదండరామిరెడ్డి, గాయని శోభారాజు, సంగీత గురువు రామాచారి, సినీనటుడు బ్రహ్మానందం, మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తదితరులను సన్మానించారు. అంతకుముందు ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. గురు రామాచారి ఆధ్వర్యంలో వారి శిష్యులు దాదాపు 80 మంది చేసిన గణేశ వందనంతో కార్యక్రమాలను ప్రారంభించారు. సౌందర్య కౌశిక్ చేసిన నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. రమాదేవి శిష్యులు చేసిన నృత్య ప్రదర్శన కూడా ఆకట్టుకుంది. దాదాపు 85 మందికిపైగా కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వాతి అట్లూరి గారు ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేయడంలో సహకరించి విజయవంతం చేశారు.

# ఖమ్మంలో తానా - సామినేని ఫౌండేషన్ వితరణ



తానా - సామినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగిన కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు అంజయ్య చౌదరి మాట్లాడుతూ తానా 46 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో విశిష్ట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఆరోగ్య పరీక్షలు, శస్త్ర చికిత్స, విద్యార్థులకు సదుపాయాలు కల్పిస్తోందన్నారు.తానా సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం అయ్యేలా కార్యక్రమాలను ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాకు చెందిన పలువురు గతంలో తానాకు సేవలందించటంతోపాటు మరెందరో తానా కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలిచారన్నారు. తానా ఆదరణ కార్యక్రమంలో భాగంగా సామినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురు వికలాంగులు, విద్యార్థులకు వాహనాలు, వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన తానా పూర్వ అధ్యక్షుడు జయశేఖర్ తాళ్లూరి, తదుపరి అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపుతో కలిసి ప్రారంభించారు. సామినేని ఫౌండేషన్ అధ్యక్షుడు రవి సామినేని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ బోస్, తానా ట్రస్టీ విశ్వనాథ్, తానా కార్యదర్శి సంతోష్ వేమూరి, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ప్రతినిధులు బండి నాగేశ్వరరావు, శ్రీనివాస్, కృష్ణారావు, సునీత, కార్పొరేటర్లు, కర్నాటి కృష్ణ, కమర్తపు మురళి, విద్యావేత్త రవి మారుత్, తదితరులు పాల్గొ న్నారు. అలాగే అన్నం సేవా ఫౌండేషన్‌కు సోలార్ ప్లాంటు ఏర్పాటుకు తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు తరపున తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్ రూ. 7,50,960 చెక్కును అన్నం శ్రీనివాసరావుకు అందజేశారు.



**బెలుగుప్ప మండలంలో...**

బెలుగుప్ప మండలం ఆవులెన్న గ్రామ ప్రజల నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి తానా నాయకత్వం సహాయం చేయడం జరిగింది. తానా ఫౌండేషన్ ట్రస్టీ గుదే పురుషోత్తం చౌదరి తన మిత్రులతో కలిసి వాటర్ ప్లాంట్ నిర్మాణానికి అవసరమైన 10 లక్షల రూపాయలు సమకూర్చడం జరిగింది. వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తయిన సందర్భంగా తానా కార్యవర్గం స్థానిక శాసనసభ్యులు శ్రీ పయ్యావుల కేశవ గారిచే నేడు ప్రారంభించడం జరిగింది. గ్రామ ప్రజలు, వాటర్ ప్లాంట్ నిర్మాణానికి సహకరించిన తానా కార్యవర్గ సభ్యులను అభినందించి పూలమాలలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి మాట్లాడుతూ ఇట్టి గ్రామ ప్రజల అవసరాలను పరిష్కరించడానికి ఎల్లవేళలా ముందుంటామని హామీ ఇచ్చారు. వాటర్ ప్లాంట్ నిర్మాణానికి సహకరించిన తానా ఫౌండేషన్ ట్రస్టీ గుదె పురుషోత్తం చౌదరి మాట్లాడుతూ ఆవులెన్న గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అనంతపురం జిల్లా ప్రజల సమస్యలు తీర్చడానికి తానా తరపున ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, తానా ఫౌండేషన్ ట్రస్టీ గుదె పురుషోత్తం చౌదరి, 23వ తానా మహాసభల కన్వీనర్ రవి పొట్లూరి, తానా చైతన్య స్రవంతి కోఆర్డినేటర్ సునీల్ పంత్ర, రైతు కోసం కో చైర్ రఘు ఎద్దులపల్లి, వెంకట్ మాలపాటి, పి.వి.కే.కే కళాశాల



ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు, గ్రామ సర్పంచ్ రామ్మోహన్ అంద్ర, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొనడం జరిగింది. తానాచైతన్య స్రవంతి కోఆర్డినేటర్ సునీల్ పంత్రా మాట్లాడుతూ ఆవులెన్న గ్రామంలో నిర్వహించిన కార్యక్రమం ద్వారా చైతన్య స్రవంతి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమాలు నేడు అనగా 2-12-2022 నుండి జనవరి 7, 2023 వరకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించడం జరుగుతుంది. తదనంతరం తానా కార్యవర్గము కళ్యాణదుర్గం పట్టణంలోని జ్ఞాన భారతి విద్యాసంస్థల ఆవరణంలో జరిగిన తానా చేయూత కార్యక్రమంలో భాగంగా 35 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ తానా చేయుత ద్వారా దాదాపు 1000 మందికి పైగా పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ తానా చేయూత కార్యక్రమానికి తానా ఫౌండేషన్ ట్రస్టీ గుదె పురుషోత్తం చౌదరి తన తండ్రి గుదె వెంకటరామప్ప గారి జ్ఞాపకార్థం మూడు లక్షల, 50 వేల రూపాయలు 30 మంది విద్యార్థులకు సహాయం అందించడం జరిగింది. ఆర్థిక సహాయం అందుకున్న విద్యార్థులు, ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, చైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ, ఫౌండేషన్ ట్రస్టీ గుదె పురుషోత్తం చౌదరి, తానా మహాసభల కన్వీనర్ రవి పొట్లూరి,



చైతన్య స్రవంతి కోఆర్డినేటర్ సునీల్ పంత్ర మరియు జ్ఞాన భారతి విద్యాసంస్థల యాజమాన్యం శ్రీ రమేష్ బాబు మోదుపల్లి గారికి తానా కార్యవర్గం ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

తదనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు తరిమెళ్ళ రాజు నేతృత్వంలో కళాకారుల బృందం సభికులను అలరించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన భారతి విద్యాసంస్థల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వీక్షకులకు కార్యక్రమానికి వన్నెలు దిద్దారు.

**కామవరపుకోట మండలంలో...**

కామవరపుకోట మండలం తడికలపూడి హర్షిత పాఠశాలలో తానా చైతన్య స్రవంతి, కొర్రపాటి, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. క్యాన్సర్, కంటి, వినికిడి, గుండె, ఊపిరితిత్తులు, గైనిక్, మూత్రకోశ, సాధారణ వ్యాధులకు సంబంధించి రోగులకు నిపుణులతో వైద్య సేవలు అందించారు. రెండు వేలకు పైగా పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా అంజయ్య చౌదరి మాట్లాడుతూ జనవరి 7 వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో తానా ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. రాబోయే రెండేళ్లలో మరో 100 నిర్వహించనున్నట్లు తెలిపారు. రూ.లక్షల వ్యయంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

కొర్రపాటి ఫౌండేషన్ చైర్మన్ కొర్రపాటి రామారావు మాట్లాడుతూ ఎక్కడినుంచో వచ్చి గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న వారిని చూసి స్ఫూర్తిపొందాలన్నారు. స్వయం కృషితో ఎదిగిన వారు తానా ఫౌండేషన్‌కు సహకారం అందించాలన్నారు. అనంతరం చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వచ్చిన రోగులకు వివిధ పరీక్షలు చేసి కొర్రపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఔషధాలను పంపిణీ చేశారు. కొర్రపాటి సుధాకర్ సహకారంతో 10 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున ఉపకార వేతనాలు, ఐదుగురు రైతులకు పవర్ స్ప్రేయర్లు, మరో 20 మందికి ఇతర వ్యవసాయ పరికరాలు, 10 మంది మహిళలకు కుట్టు మిషన్లు, 10 మంది విద్యార్థులకు సైకిళ్లు తానా డైరెక్టర్ నిమ్మలపూడి జనార్దన్ ఓ ఇంజినీరింగ్ విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేశారు. తానా చైతన్య స్రవంతికి సహకరం అందించిన సుధాకర్, పాఠశాల ప్రిన్సిపల్ నందిగం రాణిని తానా సభ్యులు అభినందించారు. వైద్యులు ఈడ్పుగంటి మౌనిక, కొర్రపాటి ప్రియాంక, గొట్టిపాటి నాగార్జున, కొర్రపాటి హేమసుందర్ శిబిరంలో సేవలు అందించి రోగులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తానా ఫౌండేషన్ చైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ, తానా డైరెక్టర్ నిమ్మలపూడి జనార్దన్, మహిళా కో ఆర్డినేటర్ కటిక ఉమా, ఫౌండేషన్ ట్రస్టీ ఓరుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




# హైదరాబాద్‌లో తానా మహాసభల లోగో ఆవిష్కరణ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 2023లో ఫిలడెల్ఫియాలో జూలై నెలలో నిర్వహించే 23వ తానా మహాసభలను పురస్కరించుకుని ఇండియాలో మొట్ట మొదటి సారిగా సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. హైదరాబాద్ లోని దస్‌పల్లా హొటల్‌లో జరిగిన ఈ సమావేశానికి మంచి స్పందన వచ్చింది. తానా నాయకులతోపాటు దాతలు, సినీ నటీనటులు, బిజినెస్, రాజకీయ ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సినీ నటుడు మురళీ మోహన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా తానా మహాసభల లోగోను, ప్రోమోను మురళీ మోహన్ ఆవిష్కరించి మాట్లాడారు. తనకు తానా అంటే చాలా ఇష్టం అని ఇప్పటివరకు 20 సార్లు వారి మహాసభలకు హాజరయ్యానని పేర్కొన్నారు. తానా ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను మురళీమోహన్ ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు మాట్లాడుతూ, ఫిలడెల్ఫియాలో జూలై నెలలో నిర్వహిస్తున్న తానా మహాసభలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలకు అందరూ రావాల్సిందిగా ఆహ్వానించారు. బిజినెస్ ప్రముఖులతోపాటు, రాజకీయ, సినీతారలు, సాహితీ వేత్తలు ఇతరులు అందరూ ఈ మహాసభల విజయవంతానికి సహకరించి తానా ఆతిధ్యాన్ని స్వీకరించాలని ఆయన కోరారు. దాతలు ఇస్తున్న సహకారం మరువలేనిదంటూ తానాకు సహకరిస్తున్న దాతలను ఆయన ఈ కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. తానా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తానా కార్యక్రమాలను మరింతగా విస్తరించడంతో పాటు తానా బలోపేతానికి కృషి చేసినట్లు ఆయన చెప్పారు.

తానా మహాసభల కన్వీనర్ రవి పొట్లూరి మహాసభలకు సంబంధించిన విశేషాలను వివరించి అందరూ ఈ మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తానా బోర్డ్ డైరెక్టర్ జాని నిమ్మలపూడి సేకరించిన కోటి రూపాయలను బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి విరాళంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం విజయవంతంకావడంలో ప్రతాపరెడ్డి కూడా కీలకపాత్ర పోషించారని జాని నిమ్మలపూడి తెలిపారు. తానా నాయకులతోపాటు సినీ రంగ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు ఈ మహాసభల సన్నాహక సమావేశానికి హాజరయ్యారు

# తణుకు మండలంలో తానా చైతన్య స్రవంతి



పశ్చిమగోదావరి జిల్లా తణకు మండలం దువ్వ గ్రామంలో స్ధానిక సాయిబాబా ఆలయం వద్ద తానా ఫౌండేషన్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో తానా చైతన్యస్రవంతి కార్యక్రమాల్లో భాగంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని తానా ఫౌండేషన్ ప్రెసిడెంట్ లావు అంజయ్య చౌదరి, రాధాకృష్ణ ప్రారంభించారు. సభలో రాధాకృష్ణ మాట్లాడుతూ తానా ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. శిబిరంలో క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్ధరణ, వినికిడి, కంటి తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో సుమారు 400 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. తానా ఆర్ధిక సాయంతో రైతులకు 25 స్ప్రేయర్లు, 50 రక్షణ కిట్లు, విద్యార్ధులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ప్రమాదవశాత్తు చేయి కోల్పోయిన వ్యక్తికి కృత్రిమ చేయిని బహుకరించారు. తానా ఫౌండేషన్ చైర్మన్ వై వెంకటరమణ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ఎన్ జనార్ధన్, ఇంటర్‌నేషనల్ కో ఆర్డినేటర్ వి హితేష్, ఉమెన్ సర్వీస్ కో ఆర్డినేటర్ ఉమా, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**తొర్రేడు గ్రామంలో చైతన్య స్రవంతి కార్యక్రమాలు**

ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలోని తొర్రేడు గ్రామంలో డిసెంబర్ 9న నిర్వహించిన తానా చైతన్య స్రవంతి కార్యక్రమాలలో తానా నాయకులు పలువురు పాల్గొన్నారు. తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, మాజీ అధ్యక్షురాలు పద్మశ్రీ ముత్యాల, మహిళా కార్యదర్శి డా. ఉమా ఆరమండ్ల కటికి, ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ హితేష్ వడ్లమూడి, ఫౌండేషన్ ట్రస్టీ శ్రీనివాస్ ఓరుగంటి, రాజా ముత్యాల, సుమంత్ పుసులూరి, రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. తానా చైతన్య స్రవంతిలో భాగంగా నిర్వహించిన ఆరుణ్య ఉచిత వినికిడి పరీక్షలు, రైతు కోసం పవర్ స్ప్రేయర్లు, ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు, చేయూత స్కాలర్షిప్స్, ఉచిత కంటి పరీక్షలు, పేద విద్యార్థులకు ల్యాప్టాప్లు, సైంటిఫిక్ మోటివేషన్ సదస్సు వంటి కార్యక్రమాలకు మంచి స్పందన వచ్చింది. తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ జనార్ధన్ నిమ్మలపూడి, తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ డాక్టర్ నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి, తానా ఫౌండేషన్ ట్రస్టీ విద్యాధర్ గారపాటి, ప్రకాష్ బత్తినేని మరియు సతీష్ చంద్రు ఈ కార్యక్రమాలకు స్పాన్సర్ చేశారు..



# నాటా సేవా కార్యక్రమాలు

ఉత్తర అమెరికా తెలుగు సమితి (నాటా) తన సేవా కార్యక్రమాల్లో భాగంగా నల్లగొండలోని పానగల్‌లో ఉన్న ఛారుమతి చైల్డ్‌కేర్ సెంటర్‌ను సందర్శించింది. నాటా బోర్డ్ సభ్యుడు రవి కందిమళ్ళ ఈ సెంటర్‌కు 4 లక్షల రూపాయలను సహాయంగా అందించారు. జహీరాబాద్ లో కూడా నాటా సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ బిల్డింగ్‌కు అవసరమైన మౌళిక సదుపాయాలకోసం 15 లక్షల రూపాయలను అందజేశారు. రొండ్ల అనూరాధ రెడ్డి, రొండ్ల లింగారెడ్డి ఈ నిధులను విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాటా అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి కొర్సపాటి, కార్యదర్శి గంఢ్ర నారాయణ రెడ్డి, అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు లక్ష్మీ నరసింహారెడ్డి, బోర్డ్ సభ్యులు కలువాయి రాధాకృష్ణ, వెంకటరామిరెడ్డి శనివరపు, పార్థసారధి రెడ్డితోపాటు ప్రసాద్ కొలిపెట్టి, రొండ్ల అనూరాధరెడ్డి, రొండ్ల లింగారెడ్డి పాల్గొన్నారు.




# తానా బహుజన కళోత్సవం విజయవంతం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా), తానా ఫౌండేషన్, తానా ప్రపంచ తెలుగు సాహిత్య వేదిక, తారా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఇటీవల నిర్విరామంగా 12 గంటలపాటు నిర్వహించిన 'బహుజన కళోత్సవం' విజయవంతమైంది. ఈ సందర్భంగా తానా తొలిసారి ప్రకటించిన 'బహుజన బంధు' పురస్కారాన్ని రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావుకు సంఘం అధ్యక్షులు అంజయ్యచౌదరి లావు అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన సాంస్కృతిక సారథి ఛైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తన పాటలతో ప్రేక్షకులను ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో కృష్ణమోహన్‌రావు ప్రసంగిస్తూ.. బీసీల అభ్యున్నతికి తుదకంటూ పాటుపడతానన్నారు. అంజయ్య చౌదరి మాట్లాడుతూ బహుజన కళారూపాలను సంస్కృతీ వైభవానికి ప్రతీకలుగా అభివర్ణించారు.

**అంజయ్య చౌదరి లావుకు సత్కారం**

అంతర్జాతీయ తెలుగు సంస్థ ఇట్ క్లా సంస్థ కార్యాలయంలో తానా ప్రపంచ సాహిత్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ ప్రసాద్ తోటకూర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తానా అధ్యక్షుడు అంజయ్య చౌదరిని, ఇట్ క్లా సంస్థ అధ్యక్షులు సంస్కృతిరత్న డాక్టర్ కే. ధర్మారావు ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి తిరుమల తిరుపతి స్వామి వారి వార్షిక క్యాలెండర్ ను బహుకరించారని ఇట్ క్లా సంస్థ కన్వీనర్ మంత్రి భుజంగ్ రావు తెలిపారు.

# గుంటూరులో తానా మెగా వైద్య శిబిరం విజయవంతం




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సహకరాంతో ప్రవాహ భారతీయుడు, వ్యాపారవేత్త కోట వంశీ ఆర్థిక సహకారంతో గుంటూరులోని ఏసీ కాలేజీలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. దాదాపు నాలుగు వేల మంది పేదలకు ఈ వైద్యసేవలు అందాయి. ఈ మెగా ఉచిత వైద్య శిబిరాన్ని హైకోర్టు జడ్జి జస్టిస్ జీ రామకృష్ణ ప్రసాద్ ప్రారంభించి మాట్లాడారు. మానవసేవే మాధవ సేవని నిరూపించిన తానా, గ్రేస్ ఫౌండేషన్ నిర్వాహకులు, కోట వంశీకి ఆయన అభినందనలు తెలిపారు. దేశంలో విద్య, వైద్యమనేది ప్రజల ప్రాథమిక హక్కని స్పష్టం చేశారు. ఎందరో పేదలు కార్పొరేట్ వైద్యానికి నోచుకోలేకపోతున్నారని, అలాంటి వారికి ఈ వైద్య శిబిరం ఒక వరమని పేర్కొన్నారు. వైద్య శిబిరానికి నాలుగు వేల మంది పేదలు రావడం సంతోషంగా ఉందన్నారు. మాతృభూమి రుణం కొంతైనా తీర్చుకోవాలనే తలంపు రావడం, దీనిని ఆచరణలో చేసి చూపడం చాలా గొప్ప విషయమని చెప్పారు.

టుబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి ఇన్ని వేల మంది రావడం ఆనందంగా ఉందన్నారు. వైద్యులు సేవాభావంతో వ్యవహరించడం చాలా ముదావహమని పేర్కొన్నారు. వచ్చిన వారందరికీ భోజన సదుపాయాలు కల్పించటమ్ గొప్ప విషయమని వంశీ ని అభినందించారు.

ఎమ్మెల్యే షేక్ ముస్తఫా మాట్లాడుతూ ఎందరో పేదలకు ఆరోగ్యశ్రీ సంజీవనిలా పని చేస్తుందని తెలిపారు. అయితే అన్ని రకాల వైద్యసేవలను ఒకే చోటికి తీసుకొచ్చి ఉచిత వైద్యమందించడం ద్వారా కోట వంశీ చాలా గొప్ప కార్యం చేపట్టారని తెలిపారు.

ఈ సందర్భంగా కోట వంశీ మాట్లాడుతూ తమ అనారోగ్యాన్ని జయించి పేదలు చిరునవ్వులతో వెళుతున్నప్పుడు పొందే ఆనందం వెలకట్టలేనిదని చెప్పారు. ఈ మెగా వైద్య శిబిరంలో 27 మంది స్పెషలిస్టు వైద్యులు గుంటూరు, విజయవాడ, హైదరాబాద్ నుంచి వచ్చి సేవలందించారని వెల్లడించారు. ఇతర వైద్య సిబ్బంది 150 మంది వరకు ఉన్నారని, అవసరమైన వారందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు. మొత్తం రూ.42 లక్షల రూపాయలతో నాలుగు వేల మంది నిరుపేదలకు ఉచిత వైద్యం అందించే భాగ్యం కలగడం తన అదృష్టమని పేర్కొన్నారు. తానా ప్రెసిడెంట్ లావు అంజయ్య చౌదరి, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ చినబాబు మాట్లాడుతూ ఇంతటి మహోన్నత కార్యక్రమం మా చేతుల మీదుగా జరగడం, దీనికి కోట వంశీ సహకారం అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.

కార్యక్రమంలో జీపీ ఇండస్ట్రీస్ ఛైర్మన్ గోరంట్ల పున్నయ్య చౌదరి, డాక్టర్ యార్లగడ్డ సుబ్బారాయుడు, రావి గోపాలకృష్ణ, రవి పొట్లూరి, విధ్యాధర్ గారపాటి, వెంకట్ పొత్తూరు, వెంకట్ గన్నె, క్రాంతి ఆలపాటి, యర్రా నాగేశ్వరరావు, రమేష్ చంద్ర, ఘంటా పున్నయ్య చౌదరి, శ్రీధర్ నాగళ్ల, ఏసీ కాలేజీ ప్రిన్సిపాల్ కే మోజెస్, ట్రెజరర్ మోజెస్ ఆర్నాల్డ్ తదితరులు పాల్గొన్నారు.



PREMIUM VILLA PLOTS

Projects By

# KAKSHAYANI
INFRA AND DEVELOPERS PVT. LTD.

DTCP LAYOUT
TLP. No. 29/2019/DTCPO/YDRB

100 Acres DTCP Mega Housing Project

# Bhuvaneswar Heights

Phase - 1,2,3,4&5

@ Chinna Kandukur, Yadadri Bhongiri Dist.

*a 100 Acers DTCP Mega Housing Project with Attractive and Comforts*
*The Special Attractions of the Venture is that : In 1 Acer Land we will be constructed*
*a commercial huge Hotel with all Amenities*





LIVE WITH NATURE
FARMING IS THE FUTURE

*Beautiful Investments for Peaceful Life.....*

*Warm Welcome to*
URBAN FARMING COMMUNITY

# Surabhi gardens -1&2

## Farms & Resorts @ Kolanupaka




**Corporate Office :** # 3-6-317, 3rd Floor, SBH Colony, Above Telangana Grameena Bank, Near L.B. Nagar Metro Station, L.B. Nagar, Hyderabad.

*Call : +91 98666 67353*

# సంక్రాంతి బరిలో విజేత ఎవరో?





సంక్రాంతి సినిమాల బరిలో మెగాస్టార్ చిరంజీవి 'వాల్తేరు వీరయ్య'...నటసింహ బాలకృష్ణ నటించిన 'వీరసింహారెడ్డి'... విజయ్ 'వారసుడు'...అజిత్ 'తెగింపు' పోటీలో ఉన్న సంగతి తెలిసిందే. టాలీవుడ్‌లో బాలయ్య...చిరంజీవి మధ్య ప్రధాన పోటీ కనిపిస్తుండగా..కోలీవుడ్‌లో అజిత్...విజయ్ మధ్య బిగ్ ఫైట్ ఉంటుంది. అనువాద చిత్రాల ప్రభావమైతే తెలుగులో కనిపిస్తుంది. పండగ సీజన్ కాబట్టి పండగ రెండు..మూడు రోజులు సినిమా ఎలా ఉన్నా? థియేటర్లు హౌస్ ఫుల్ అవుతుంటాయి. ఏసినిమాకి హిట్ టాక్ బాగా వస్తే ఆ సినిమాకి కనక వర్షమే. వీటితో పాటు 'కళ్యాణం కమనీయం' అనే సినిమా జనవరి 14న రిలీజ్ అవుతోంది. ఈ సినిమా కూడా పండగ సీజ్ టార్గెట్ చేసింది. చిన్న సినిమాగా రిలీజ్ అవుతున్న కంటెంట్ ఉంటే? అదే పెద్ద సినిమా అవుతుంది. స్టార్ హీరోల్ని సైతం కొట్టే సినిమాగా హైలైట్ అవుతుంది. కాబట్టి ఇప్పుడే సినిమాని తక్కువ అంచనా వేయడానికి వీలు లేదు. సైలెంట్ గా రిలీజ్ అయి వందల కోట్లు తెచ్చిన చిన్న సినిమాలెన్నో ఉన్నాయి.

తమిళ హీరోలు విజయ్ నటించిన 'వారసుడు' (తమిళంలో 'వారిసు'), అజిత్ 'తునివు' (తెలుగులో 'తెగింపు') చిత్రాలు జనవరి 11నే విడుదల కానున్నాయి. విజయ్, రష్మికా మందన్నా జంటగా వంశీ పైడిపల్లి దర్శకత్వంలో రూపొందిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'వారసుడు'. ఈ సినిమాను 'దిల్' రాజు, శిరీష్‌లు నిర్మించారు. ఇక 'నేర్కొండ పార్వై' (హిందీ 'పింక్' తమిళ రీమేక్), 'వలిమై' చిత్రాల తర్వాత హీరో అజిత్, దర్శకుడు హెచ్. వినోద్, నిర్మాత బోనీ కపూర్‌ల కాంబినేషన్‌లో తెరకెక్కిన మూడో చిత్రం 'తెగింపు' (తమిళంలో 'తునివు'). ఈ యాక్షన్ ఫిల్మ్ కథాంశం బ్యాంకు రాబరీ నేపథ్యంలో ఉంటుంది. జనవరి 12న 'వీరసింహా రెడ్డి'గా వస్తున్నారు బాలకృష్ణ. 'అఖండ' వంటి హిట్ తర్వాత బాలకృష్ణ, 'క్రాక్' వంటి హిట్ తర్వాత దర్శకుడు గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో రూపొందిన ఈ 'వీరసింహారెడ్డి'లో శ్రుతీహాసన్ హీరోయిన్. నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మాతలు. రాయలసీమ నేపథ్యంలో ఈ చిత్రం ఉంటుంది. మరోవైపు 'వాల్తేరు వీరయ్య'గా జనవరి 13న చిరంజీవి వస్తున్నారు. ఆయన టైటిల్ రోల్‌లో నటించి, హీరో రవితేజ ఓ కీలక పాత్ర పోషించిన ఈ సినిమాకు కొల్లి బాబీ (కేఎస్ రవీంద్ర) దర్శకుడు. శ్రుతీహాసన్ నాయిక. సంక్రాంతికి ఈ జాబితాలో నిలిచిన మూవీ 'కళ్యాణం కమనీయం'. సంతోష్ శోభన్, ప్రియా భవానీ శంకర్ జంటగా నటించిన ఈ చిత్రం జనవరి 14న విడుదల కానుంది. ఆళ్ల అనిల్ కుమార్ దర్శకత్వంలో ఈ సినిమాను యూవీ కాన్సెప్ట్స్ నిర్మించింది.





# A Livelier, Healthier & Secure Community





ENTRANCE ARCH



DRIVE-IN THEATRE



SWIMMING POOL

Botanica
@Pharma City

silpa Raghava

In association with Kohinoor

hmda Growing Global
LP No.16/LO/Plg/HMDA/2022, Date: 02-05-2022

TS RERA TELANGANA STATE REAL ESTATE REGULATORY AUTHORITY
P02400004940

Loan Facility Available from HDFC WITH YOU, RIGHT THROUGH

PMC CBRE

FUTURE IS HERE

# PREMIUM LUXURY VILLA PLOTS

**@ Global Investment Destination - Pharma City, Hyderabad, India.**

*Everything you need. All right here!*

## PROJECT HIGHLIGHTS & AMENITIES

**331 Acre Mega Project | 250ft Road Facing | Opposite to 48 Acres Amazon Data Center**

Integrated Luxury Gated Community | Abutting to Pharma City | Promising Investment Zone | 40,000 SFT Club House | Sustainable & ECO Friendly

## LOCATION MATTERS WHEN IT COMES TO REAL ESTATE INVESTMENT

### Location Highlights
(from site location to...)

02 minutes drive to **Amazon Data Center**

06 minutes drive to Kandukur

21 minutes drive E-City (Fab City)

22 minutes drive to Tukkuguda (Exit 14) ORR Junction

30 minutes drive to Rajiv Gandhi International Airport

45 minutes drive to Gachibowli, Financial District and IT Corridor

ETA as per Google Maps*

Disclaimer: The pictorial/other representation herein, the layout, facilities, and amenities are merely creative imagination and an architect's impression and are only indicative. The actual product may vary/differ from what is indicated herein. This ad is conceptual and not a legal offer for Sale/Agreement

## 100+ World Class Amenities

thoughtfully Planned, Designed and Engineered for you.

**GO WHERE YOU FEEL MOST ALIVE**

Scan for Site Location

Scan for Digital Site Visit


Contact:

**+91 9164 999 888 | +91 9154 961 666**

www.silparaghavabotanica.com  sales@silpa.co.in

Planet Green

# The Exotic Lifestyle of 300+ Acres




Dates County
THE EXOTIC LIFESTYLE

Plots ranging from 200 sq. yds. to 1000 sq. yds.

25-min drive from Hyderabad International Airport
15-min drive from Pharma City

Call +91 9555 700 900

marketing@planetgreen.co.in

thedatescounty.com